# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 20-06-2026** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1) గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల వద్ద నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రోజు పాల్గొన్నారు.**

**2) రాష్ట్రాన్నిస్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.**

**3) రాష్ట్రంలో టెక్స్ టైల్ పాలసీ ద్వారా సుమారు రెండు లక్షల మందికి ఉపాధి కల్పించనున్నామని మంత్రి ఎస్. సవిత వెల్లడించారు.**

**4) రాష్ట్రంలో ఔషధ నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

=========================

సాంకేతికకు మరింతగా అలవాటుపడకుండా ఉండేందుకు ఆధ్యాత్మిక, యోగా వంటివి ఉపకరిస్తాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల వద్ద రామ్ దేవ్ బాబాతో నిర్వహించిన యోగాసాధన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రోజు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... రామ్ దేవ్ బాబా యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లారని వేలాది మంది స్వచ్ఛంధంగా వచ్చి రామ్ దేవ్ బాబా దగ్గర యోగాలో శిక్షణ తీసుకుంటారని చంద్రబాబు పేర్కొన్నారు. వివరించారు. ఉండవల్లి గుహల వద్ద యోగాసాధన చేయడం విశేషం అని కొనియాడారు. 6-7 శతాబ్దాలకు చెందిన ఉండవల్లి గుహలకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేస్తూ...

వాయిస్ 29

-------------------------

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో విష్ణు కళాశాలలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈరోజు పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ...

వాయిస్ 27

-------------------------

రాష్ట్రాన్నివ్యర్థ రహితంగా, పూర్తి స్థాయి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులో నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సంఘీభావం తెలుపుతూ పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని వీధుల్లోని చెత్తను తొలగించారు. అనంతరం అధికారులు, ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

--------------------------

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ-- పీఎం కిసాన్ తొలి విడత నిధులను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈ రోజు పల్నాడు జిల్లా లింగంగుంట్లలో విడుదల చేయనున్నారని మంత్రి తెలిపారు. ఒక్కో రైతు ఖాతాలో 7 వేల రూపాయల చొప్పున 46 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో 3 వేల 125 కోట్లరూపాయలు జమ కానున్నాయి అని మంత్రి వివరించారు. పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్రా ప్రభుత్వం 782.55 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం 2 వేల 342.92 కోట్లు విడుదల చేయనుందని అచ్చానాయుడు వివరించారు.

--------------------------

రాష్ట్రంలో నూతన టెక్స్ టైల్ పాలసీ ద్వారా సుమారు రెండు లక్షల మందికి ఉపాధి కల్పించనున్నామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత చెప్పారు. అమరావతి లోని సచివాలయంలో ఈరోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో టెక్స్‌టైల్స్ పాలసీని తీసుకువచ్చిన ఘనత చీణూ ప్రభుత్వందే అనిఅన్నారు. గడిచిన రెండేళ్లలో చేనేత కార్మికులకు 250 కోట్ల రూపాయల విలువైన రాయితీలను ఇచ్చామని మంత్రి చెప్పారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ఎప్పటికప్పుడు మార్కెటింగ్ చేసే అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మంగళగిరిలో 22 కొట్ల రూపాయలతో మెగా కస్టర్ మంజూరు అయిందని మంత్రి వివరించారు.

--------------------------

రాష్ట్రంలో ఔషధ నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చెప్పారు. విజయవాడ లో ఔషధ నియంత్రణ భవన్ ను మంత్రి నిన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని ....ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి సాధించడం సాధ్యపడుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేసే మందుల నాణ్యత, నిర్ధారణ పరీక్షలకు రాష్ట్ర స్థాయి ల్యాబ్‌లో స్థానికంగా పరీక్షలకు వీలవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొంటూ

బైట్....30

--------------------------

రేపు జరిగే నీట్ పునః పరీక్ష నిర్వహణకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు వరకు పరీక్ష జరుగుతుంది. పరీక్ష ప్రశ్నాపత్రాల సురక్షిత రవాణా కోసం భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, హెలికాప్టర్లను వినియోగించనుంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ మేరకు విద్యా శాఖ, ఎన్టీఏ, రక్షణ శాఖ అధికారుల మధ్య పలుమార్లు సమావేశాలు జరిగాయి. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఉండేందుకు ఈ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరున్నర వరకు మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి. ప్రధాన మంత్రి భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన పథకంలో దేశంలో ఎరువులు విక్రయించే అన్ని కంపెనీలు తమ సబ్సిడీ ఎరువులను 'భారత్' అనే ఒకే బ్రాండ్ పేరుతో విక్రయిస్తారు. తిరుపతి జిల్లా కాళహస్తి నియోజకవర్గంలోని సుబ్బానాయుడు కండ్రిక గ్రామంలో క్షేత్రస్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింది రైతుల కోసం ఫ్రెండ్లీ యాప్ ద్వారా ఎకరాకు మూడు బస్తాల యూరియాను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన గురించి తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరిస్తూ..

వాయిస్ 28 బైట్

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 135వ సంచిక ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 టోల్ ఫ్రీ నెంబర్‌కు, లేదా మై జి.ఓ.వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌కు, లేదా నరేంద్రమోదీ యాప్‌కు ఈ నెల 26వ తేదీ వరకు పంపవచ్చు.

=====================